


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 15 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 275

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను

# తక్షణమే పరిష్కరించాలి

### - మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈ నెల 21వ తేదీ నుండి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మార్కాపురం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మార్కాపురం మండల, పట్టణ, తర్లుపాడు మండలాలకు చెందిన 2లో

# వై పాలెం వైకాపా లో కలకలం

### - మంత్రి సురేష్ కి మద్దతుగా రాజీనామాల పర్వం

### - మంత్రి చెప్పినా వినని నాయకులు



2లో

## మంత్రి సురేష్ కి మద్దతుగా.. రాజీనామాలకు సిద్ధం

### - పార్టీకి తలనొప్పిగా మారుతున్న మండల నాయకులు







అగ్ని న్యూస్, పెద్దారవీడు: యర్రగొండపాలెం ఎమ్మెల్యే, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ను, యర్రగొండపాలెం నుంచి కొండపి కి మార్పు చేస్తూ అధిష్టానం చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.మంత్రి సురేష్ కి మద్దతుగా పెద్దారవీడు పార్టీ మండలఅధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి,జెడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య ఎర్రగొండపాలెం లో మంత్రి సురేష్ కే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాదని కొత్తవారిని ప్రకటిస్తే రాజీనామాల కైనా వెనుకడుగు వేయమని తెలిపారు.అధిష్టానం మా అభ్యర్థనను మన్నించి తిరిగి మంత్రి సురేష్ ని ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి అభ్యర్థిగా ప్రకటిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని వస్తావని ఈ సందర్భంగా వారు తెలియజేశారు .ఎర్రగొండపాలెంలో కొత్త అభ్యర్థిని ప్రకటిస్తే, వచ్చే కొత్త అభ్యర్థి కొత్త నాయకులను, కార్యకర్తలను కూడా చూసుకునే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఆవుల వెంకటేశ్వర్లు




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఆవుల వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా ఎస్సీ, ఎస్టీసెల్ 2 సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులయ్యారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన భీమా నాయక్ 2లో

## సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, మార్కాపురం: నూతన సీఐ గా భాధ్యతలు స్వీకరించిన ఆవుల వెంకటేశ్వర్లును గురువారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ ని కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణా రావు, మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, కో కన్వీనర్ శెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పైడిమర్రి రావచంద్ర, విశ్వకర్మ అసెంబ్లీ కన్వీనర్ ఏ సుబ్బారావు, ఆఫీస్ ఇంచార్జి వెంకటేశ్వర రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు దూదేకుల మహబూబ్ బాషా, బైసాని నాగేశ్వరరావు, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు సమాయత్తం కావాలి

### - మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బుధవారం మాజీశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కొనకనమిట్ల మండలంలోని నాగరాజు కుంట పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో కందుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం గురించి నాయకులు కార్యకర్తలతో చర్చించి వారికి సూచనలు చేశారు.వచ్చే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోర బోయిన బాబురావు నాయకులు, ఆయా గ్రామల తెలుగుదేశం నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్దమైనవని ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం అబద్దపు వాగ్దానాలతో అంగన్వాడీల ఓట్లు దండుకొని ఇప్పుడు వారిని రోడ్డున పడవేయటం ఎంతవరకు సమంజసం అని తక్షణమే అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందె నాసరయ్య, ఖాసీం , సిపిఎం నాయకులు సోమయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఆవుల వెంకటేశ్వర్లు

ఒంగోలు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతానని అసాంఘిక కార్యకలాపాలు సాగనివ్వనని తెలియజేశారు. ఆవుల గతంలో మార్కాపురం రూరల్, తర్లుపాడు ఎస్ఐ గా పనిచేశారు.

# వై పాలెం వైకాపా లో కలకలం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మరో పులివెందుల వలె పేరు గాంచిన ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నూతన అభ్యర్ధిని బరిలోనిలిపింది అధిష్టానం. అయితే నియోజకవర్గం లోని పలు మండలాల నాయకులు మంత్రి సురేష్ నే అభ్యర్ధిగా ప్రకటించాలని కోరుతూరాజీనామాలు చేపట్టారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా అభ్యర్ధి మార్పు విషయమై చర్చలు జరుగుతున్నాయి. యర్రగొండపాలెం కు కొత్త అభ్యర్ధి ని నియమిస్తూ అధిష్టానం ఏకపక్ష నిర్ణయం తీసుకొనడంతో నాయకులు, కార్యకర్తలు మండి పడుతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం మంత్రి సురేష్ ద్వారానే జరిగిందని ముఖ్యమంత్రి అభీష్టం మేరకు పనులు జరిగిన కూడా తాము నేటికీ ఎస్సీ నియోజకవర్గంలో మంత్రిని తమ అభ్యర్థిగా కోరుకుంటున్నామని వారు తెలియజేస్తున్నారు. గతంలో అధిష్టానం నిర్ణయం మేరకు మంత్రి సురేష్ సంతనూతలపాడు కు వెళ్లారని,అక్కడ గెలుపొందారని అధిష్టానం నిర్ణయం మేరకే యర్రగొండపాలెం లో 30 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొంది యర్రగొండపాలెం గడ్డ పులివెందుల అడ్డగా మార్చారని వారు అంటున్నారు. కానీ ప్రతిసారి అధిష్టానం నిర్ణయం మేరకు మంత్రి ఇతర ప్రాంతాలకు వలస వెళుతూనే ఉన్నారని కానీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రాథమిక దశలో ఉన్నాయని మంత్రి తిరిగి శాసన సభ్యులుగా బాధ్యతలు స్వీకరిస్తేనే తమ నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అంటున్నారు.తాము ఏనాటికి పార్టీ విధేయులమేనని, కానీ అలా కాక ఏకపక్ష నిర్ణయాలతో అధిష్టానం అభ్యర్థులు మారిస్తే భవిష్యత్తులో తాము ఇబ్బందులు పడతామని వారు అంటున్నారు. ఎన్నికల సమయం కేవలం రోజులలోనే ఉన్నాయని అభ్యర్థిని రానున్న రోజులలో తాము సైతం ఇబ్బందులు పడే దుస్థితి నెలకొని ఉంటుందని వారు అంటున్నారు.తమకు పార్టీ ముఖ్యమే కానీ అలా కాక అత్యవసరంగా పార్టీ అభ్యర్థిని మార్పులు చేస్తే ని నియోజకవర్గ ప్రజలు ఎలా ఆదరిస్తారని వారు అంటున్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి సురేష్ ను మారిస్తే రానున్న ఎన్నికలలో తాముఇబ్బందులు పడటం ఖాయమని అధిష్టానం పునరాలోచించాలని వారి కోరుతున్నారు.నియోజకవర్గం లోని ఐదు మండలాల నాయకులు నామినేటెడ్ పదవులు పొందిన వారు మంత్రి సమక్షంలో మంత్రి వారిస్తున్నా వినకుండా రాజీనామాలను అందజేశారు. మరి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.




అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గ్రోవ్ కాఫీ ఆర్గానిక్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే కేపీ




అగ్ని న్యూస్, కొనకనమిట్ల: గ్రోవ్ కాఫీ ఆర్గానిక్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం అని ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి తెలిపారు. మండలంలోని చినారికట్ల జంక్షన్ లో ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణంలో పట్టణ వాతావరణానికి ధీటుగా ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి తనయుడు, ఉడుముల శివశంకర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ది గ్రోవ్ కాఫీ అండ్ ఆర్గానిక్ సెంటర్ ను మార్కాపురం శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగాగ్రామీణ ప్రాంతంలో ది గ్రోవ్ కాఫీ అండ్ ఆర్గానిక్ సెంటర్ ఏర్పాటు చేసి మరి కొంత మందికి ఉపాధి కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉడుముల శివశంకర్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉడుముల గురువారెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి...

### మహిళా పోలీసులకు అప్పగించిన అధికారులు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: అంగన్వాడీ కార్యకర్తలు ఒకవైపు ధర్నా చేస్తుంటే అంగన్వాడీ నిర్వహణ ఆగిపోకూడదనే ఉద్దేశ్యంతో రెవిన్యూ అధికారులు అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి మహిళా పోలీసులకు తాళాలు అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ ధర్నా నిర్వహిస్తుండగానే రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో తాళాలు పగలగొట్టి మహిళా పోలీసులకు స్టాక్ ను అప్పగించిన ఘటనపై అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలే కానీ అన్యాయం చేయకూడదని హితవు పలికారు.

## మోదీ స్టిక్కర్ తో రేషన్ పంపిణీ చేయాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని మోదీ స్టిక్కర్ ను రేషన్ వాహనాలపై ఉంచి రేషన్‌ను పంపిణీ చేయాలని బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని 4 వ వార్డులో బియ్యం సరఫరా చేస్తున్న వాహనాలపై నరేంద్ర మోడీ ఫోటో లేకుండా, కేవలం సిఎం జగన్ ఫోటోలు మాత్రమే ఉంచి బియ్యం సరఫరా చేయడంపై స్పందించి,వాహనాలపై నరేంద్ర మోడీ స్టిక్కర్లను అతికించారు.ఈ సందర్భంగా మద్దెల లక్ష్మీదేవి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని పేద ప్రజలందరికీ గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం క్రింద ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం చొప్పున ఉచితంగా ఇస్తుంటే, ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, బియ్యం వాహనాలపై తన ఫోటోలు మాత్రమే వేసుకొని తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రజలను మభ్యపెడు తున్నారనీ, ఇటీవల మన ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం మరో 5 సంవత్సరాలు ఈ బియ్యం పథకాన్ని పొడిగిస్తున్నట్టుగా ప్రకటించారని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బియ్యం సరఫరా వాహనాల పై నరేంద్ర మోడీ స్టిక్కర్లు వేయాలని మద్దెల లక్ష్మీదేవి, బిజెపి సీనియర్ నాయకులు పైడిమర్రి శ్రీనివాసరావు, గోనుగుంట శ్రీధర్, గుంటు ప్రభాకర్ లు డిమాండ్ చేశారు.



## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పై చిన్న చూపు తగదు

- యం ఈ ఓ పి. ఆంజనేయులు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పై చిన్న చూపు తగదని యం ఈ ఓ పి. ఆంజనేయులు తెలిపారు. మండలంలోని భవిత కేంద్రం, యర్రగొండపాలెం జడ్ పి హెచ్ ఎస్ నందు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించిన వరల్డ్ డిజేబుల్ కార్యక్రమంలో యం ఈ ఓ పాల్గొని మాట్లాడుతూ వాస్తవంగా ఈ కార్యక్రమాలు ఈనెల 3 వ తేదీన జరుపాల్సివుండగా విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా గురువారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను అగౌరవ పరచకుండా , వారి వైకల్యం గురించి తప్పుగా మాట్లాడ కుండా వుండాలని విద్యార్థులకు తెలిపారు . ఇళ్లలో కూడా పిల్లల ను బాగా చూసుకోవాలనీ , వారికి వైకల్యం సంగతి మరిచిపోయి ముందుకు వెళ్లేలాగా పెంచాలని అన్నారు ప్రస్తుత సమాజం లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి ,వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జన జీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడం కోసం 1992 లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మొదలైందని తెలిపారు. మండలంలో భవిత కేంద్రం ద్వారా ఎన్నోకార్యక్రమాలు అందుబాటు లోనికి తీసుకుని రావటం జరిగిందనీ చక్రాల కుర్చీలు ,బ్రయిలీ లిపి పుస్తకాలు ,చెవిటి మిషన్లు . చేతికర్రలు మొదలైనవి వారి వారి అవసరాల ననుసరించి అందజేయడం జరుగు తోందన్నారు. భవిత కేంద్రానికి రాలేని వారి కోసం ఇంటి వద్దనే గృహ సందర్శన చేసి వెళ్లే ఐఆర్ టీచర్లు వున్నారని వారి సేవలు ఉపయోగించు కోవాలన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు వారి వైకల్యాలను సైతం మరచిపోయి పాల్గన్నారు.విద్యార్థుల ఆట పాటల కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యంఈఓ 2 మల్లూ నాయక్ పాల్గొని ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని పిలుపునిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు జడ్ పి హెచ్ వై పాలెం టీచర్లు బహుమతులు, భోజనాలు ఏర్పాటు చేశారు.ముందుగా పాఠశాలలోని లూయిా బ్రెయిల్ చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వై పాలెం జడ్పిహెచ్ ప్రిన్సిపల్ పిచ్చిరావు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సాధిక్, ఐ ఈ ఆర్ టి లు చెన్నకేశవులు, సురేష్, సి ఆర్ యంటి లు కోటేశ్వరరావు, మూర్తి , ఉపాధ్యాయులు నందగోపాల్, శేషారావు , నాగరాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సమస్యలు పరిష్కరించ లేని సమావేశాలు దేనికి?



## - సర్వ సభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం

అగ్ని న్యూస్,తర్లుపాడు: సమస్యలు పరిష్కరించ లేని సమావేశాలు దేనికనీ, సర్వ సభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని పెద్దల నానుడి, కానీ ప్రస్తుతం పట్టుకొమ్మలాంటి పల్లెలను అభివృద్ధి పదంలో నడిపేందుకు గ్రామానికి ప్రధమ పౌరుడిగా సర్వాధికారాలు కలిగినటువంటి ఒక గ్రామ సర్పంచి ఉంటాడు.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచుల స్థానంలో ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దీంతో గ్రామ సర్పంచులకు ఎలాంటి విలువ లేకుండా పోయిందని, పంచాయతీల అభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తరుణంలో సర్పంచులు చేసిన పనులకు సరిపడ నిధులు రాక పోవడంతో ఆందోళన చెందుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ తో పాటు పోతలపాడు గ్రామ సర్పంచ్ గాయం శ్రీనివాస రెడ్డి, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ గంట వెంకటరెడ్డి, మీర్జా పేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతి పలువురు సర్పంచులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్ష తొలి పలుకులు,ఎంపీడీవో ఎస్ నరసింహులు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి వివరించడంజరిగింది.అనంతరం అజెండాలో ఉన్న సమస్యలపై సంబంధిత అధికారులు ప్రస్తావిస్తుండగా అతి వృష్టి, అనావృష్టితో రైతులు సాగు చేసుకున్న పంటలు సక్రమంగా లేవని వాటి గురించి రైతు పక్షపాతి అని ఊదరగొడుతున్న ప్రభుత్వానికి రైతుల గోడును తెలియపరచి వారికినష్ట పోయిన పంటలకు పరిహారం ఇప్పించాల్సిన బాధ్యత లేదా అని అధికారులను నిలదీశారు. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సభ దృష్టికి తెచ్చారు. అంతేకాదు మండలంలోని సర్పంచుల, మిగిలిన ప్రజాప్రతినిధుల పరిస్థితి ప్రభుత్వాన్ని నిందించలేక విడవమంటే పాము కోపం, కరవమంటే కప్పకుకోపం అన్న సామెతగా ఉందని సర్పంచులందరూ సభలో ఏ కరువు చేశారు. ప్రతిసారి జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వాన్ని నిందించ( ఎదిరించ ) లేక అధికారులను నిలదీయడం తప్ప వారు సాధించేది ఏమీ లేదని వారిలో వారు గుసగుసలాడుకుంటు న్నారు. ఇప్పటికే గ్రా మాలలో మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, విద్యుత్తు, డ్రైనేజీలు, లింక్ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి లక్షల రూపాయలు ఖర్చు చేశామని అధికారుల ముందు సర్పంచులు ఆవేద వ్యక్తం చేశారు.ఈవిధంగా అజెండాలోని విషయాలపై వాడిగా వేడిగా సుమారు రెండు గంటల పాటు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు పెద్దగా హాజరు కాక పోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాభివృద్ధి కోసం గ్రామ సర్పంచులకు పుష్కలంగా నిధులు విడుదల చేసి వారికి సముచిత స్థానాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు వెన్నా ఇందిరా, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందురు సత్యనారాయణ రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్కే అక్బర్ అలీ,సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇన్చార్జి ఈ ఓఆర్డి బాలకృష్ణ, మండల వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు దేవరకొండ సుజాత, అచ్యుత సుబ్బారావులు, విద్యుత్ ఏఈ హనుమ నాయక్, పంచాయతి రాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏపీవో నాగరాజు, ఏపిఎం డి.పిచ్చయ్య, పశువైద్యాధికారి నందన, మండల వైద్యాధికారిని డాక్టర్ సోనీ, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, ఆర్ అండ్ బి శాఖాధికారి వెంకటేశ్వర రెడ్డి, హౌసింగ్ ఏఈ నిర్మల బాబు, సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

---



# అంగన్వాడీ కేంద్రాలను తెరిచి మహిళా పోలీసులకు అప్పగించిన అధికారులు

అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి పట్టణంలో పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బంది స్వాధిన పరుచుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలు స్వాధిన పరుచుకొని సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.అంగన్వాడీ సిబ్బంది తమకు వేతనాలు పెంచాలని ధర్నా నిర్వహిస్తుండడంతో పౌష్టికాహారం లోపంతో చిన్నారులు ఇబ్బంది కలుగకుండా చూడాలన్న ఉద్దేశంతో అధికారులు మహిళా పోలీసులకు అప్పగిస్తున్నారు.

# బిజెపి యువ మోర్చా పదాధికారుల సమావేశం




అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక బిజెపి కార్యాలయంలో గురువారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి పార్టీ సంస్థాగతంగా ఎదుగుదల గురించి అలానే యువమోర్చా ఆధ్వర్యంలో ముందు ముందు జరగబోయే కార్యచరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ నవనీత్ కృష్ణారెడ్డి, జిల్లా ఇంచార్జ్ కృష్ణ చైతన్య, జోనల్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీ వీ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దామోదర్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా కార్యకర్తలకే కండువాలు వేసి నాటకాలు ఆడొద్దు

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: టిడిపి లో ఉన్న వారికే, పార్టీ కండువాలు కప్పి, వైకాపా వారు పార్టీ లో చేరారని ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని వైకాపా నాయకులు మండిపడ్డారు. నియోజకవర్గంలోని పుల్లల చెరువు మండలం గారపెంటకు చెందిన 30 గిరిజన కుటుంబాలు, వైకాపా తీర్థం పుచ్చుకున్నారని ప్రచారం చేశారని , ఇది అవాస్తవమని వారు అన్నారు. ఆ పార్టీకి చెందిన వారే ఆ పార్టీలో ఉన్న వారికే కండువాలు కప్పి ఘనకార్యం చేసిన రీతిలో ప్రకటనలు చేసి ఉన్నారని వాటిని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. వారు తెలియజేస్తున్న కొందరు మొదటి నుండి ఆ పార్టీకి అనుకూలూరు గానే ఉన్నారని వారు అంటున్నారు. ఆ పార్టీలో ఉన్న వారిని పార్టీలో చేరారని గ్లోబల్ ప్రచారం చేయడం నిజంగా వారికి మాత్రమే చెల్లుబాటు అవుతుందని వారు అంటున్నారు. పుల్లలచెరువు మండలంలోని గారపెంటలో రాష్ట్ర ప్రభుత్వంతోపాటు మంత్రి సురేష్ గిరిజనులకు అనేక సంక్షేమ అభివృద్ధి శాశ్వత పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుతం వారు తెలిపిన విధంగా పార్టీలో తీర్థం పుచ్చుకున్న వారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందలేదంటూ వారు ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో సురేష్ ఆధ్వర్యంలో పార్టీలు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేసినదంతా ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కానీ లాలూచీ రాజకీయాలు చేపడుతూ తామేదో లబ్ధి పొందాలని చూస్తే నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు.ఇటువంటి కుట్ర రాజకీయాలు చేస్తే వారికి భవిష్యత్తులో మనుగడ ఉండదని వారు అంటున్నారు.రానున్న రోజులలో మరో మారు నియోజకవర్గంలోమంత్రి సురేష్ బర్లో నిలవడం ఖాయమని.ఆయన ఆశయాలు కనుగొనంగానే నియోజకవర్గ ప్రజలు పనిచేస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ కందుల వెంకటయ్య, నాయకులు కే జానకి రామ్, సచివాలయ మండల కన్వీనర్ డి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, కోట్ల సుబ్బారెడ్డి ,నాసర్ రెడ్డి, పంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బాబు తోనే భవిష్యత్ కు గ్యారెంటీ



అగ్ని న్యూస్, పొదిలి: బాబు తోనే భవిష్యత్ కు గ్యారెంటీ సాధ్యమవుతుందని మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఎర్కొన్నారు. గురువారం పొదిలి మండలం లోని ఓబులక్కపల్లి గ్రామంలో మార్కాపురం కందుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కాశిరెడ్డి , ఖుర్దుస్,ఓబులక్కపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలను ఆదీనంలోకి తీసుకున్న అధికారులు



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బంది స్వాధిన పరుచుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలు స్వాధీన పరుచుకొని ఎంపీడీఓ నరసింహులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను స్వాధిన పరచకొనున్న అధికారులు,పౌష్టికాహారం లోపంతో చిన్నారులు ఇబ్బంది కలుగకుండా చూసేందుకు ప్రయత్నాలు చేశారు. గత రెండురోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు,టిచర్లు నిరవధిక సమ్మె లోకి దిగిన విషయం విధితమే. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ లక్ష్మీదేవి, ఏ పి యం పిచ్చయ్య,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org